RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోకూడదు, అదొక్కటి చాలు కోల్పోయిన వాటిని తిరిగి తెచ్చుకోవడానికి

- మక్సిం గోర్కీ

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 209
మంగళవారం, జూలై 14, 2026, పేజీలు - 4 వెల : 2/-

### జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో

# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైదరాబాద్, జులై 13 :** జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేం దుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యా నించారు. ప్రతీ నియోజ కవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.నర్సరీ నుంచి 12వ



తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్ర ంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు.

### మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం బిగ్ షాక్..

## 90 లక్షల మందికి ఆ పథకం కట్



**హైదరాబాద్, జులై 13 :** దేశంలోని అనేక రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకోసం కొత్త పథకాలను ప్రవేశపె డుతున్నాయి. మహిళా ఓటర్లే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో పలు హామీలను గుప్పిస్తున్నాయి. మహిళలకు ఫ్రీ బస్సు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ లాంటి పథకాలు ఇప్పుడు దాదాపు ప్రతి రాష్ట్రంలో ఉన్నాయి. రానున్న రోజుల్లో చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నేపథ్యంలో ఇప్పటి నుంచే మహిళా ఓటర్లను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ క్రమంలో మహారాష్ట్రలోని మహిళలకు బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రంలోని 'మాఝీ లడ్కీ బహిన్ యోజన' పథకం నుంచి ఏకంగా 90 లక్షలకు పైగా మహిళలను తొలగించింది అక్కడి ప్రభుత్వం. దీనికి ప్రధాన కారణం ఈ- కేవైసీ పూర్తి చేయకపోవడమే అని తెలుస్తోంది.తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 92 లక్షల మంది మహిళల్ని ఈ పథకం నుంచి తొలగించారు. తొలుత ఈ పథకానికి 2.34 కోట్ల మంది మహిళలు అర్హులు కాగా ఇప్పుడు ఆ సంఖ్యలో 38 శాతం మంది తగ్గినట్లు తెలుస్తోంది. అయితే మహిళల తొలగింపునకు ప్రధాన కారణం ఈ- కేవైసీ పూర్తి చేయకపోవడమే అని సమాచారం.

# ఇది అన్యాయం..

### 105 నియోజకవర్గాల్లో పార్టీ జెండా ఎగురవేశాం..

## కవిత లేఖ

**హైదరాబాద్, జులై 13 :** కేంద్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ రక్షణ సేన లేఖ రాసిం ది.. పార్టీకి గుర్తింపు ఇవ్వాలని కోరింది. తమ పార్టీ రిజిస్ట్రేషన్‌ను వ్యతిరేకిస్తూ వచ్చిన అభ్య ంతరాల గురించి ప్రస్తావించింది. ఆ అభ్యం తరాలను తమకు పంపాలని లేఖలో కో రారు.



తమకు అభ్యంతరాల కాపీలు ఇవ్వకుండా సమాధానం ఎలా చెబుతామని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం ముందు తమ కు కేటాయించిన పేరుతోనే 105 నియోజ కవ ర్గాల్లో పార్టీ జెండాలు ఎగురవేశామని.. ఇప్పుడు పేరు మార్చమంటే సరికాదు, అన్యా యం అన్నారు.తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవితకు కొత్త తల నొప్పులు మొదలయ్యాయి. కొత్త పార్టీకి సంబ ంధించిన పేరుపై కవితకు లేఖ రాసింది.

# తెలంగాణలో మరో పాదయాత్ర..

## రంగంలోకి హరీష్ రావు..

**హైదరాబాద్, జులై 13 :** మాజీ మంత్రి హరీశ్ రావు త్వరలోనే భారీ పాదయాత్ర చేపట్టను న్న ట్లు ప్రకటించారు. 'బస వేశ్వర నుంచి సంగ మేశ్వర' వరకు ఈ పాద యాత్ర సాగనున్నట్లు తెలిపారు. ఆగిపోయిన ఎత్తిపోతల ప్రాజెక్టుల పూర్తి, రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగు తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను నిలిపివేసి రైతులకు అన్యాయం చేసిం దని ఆరోపించారు. సింగూరు నీటి వినియోగం, క్రాప్ హాలిడే పరిహారం, పంటల బీమా, స ంక్షేమ పథకాల అమలుపై కూడా ప్రభుత్వాన్ని తీవ్రంగా



విమర్శించారు.తెలంగాణ రాజకీ యా ల్లో మరో కీలక పరిణామానికి తెరలేచింది. బీఆ ర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హ రీశ్ రావు త్వరలో భారీ పాదయాత్ర చేయ ను న్నట్లు ప్రకటించారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజ ల ప్రయోజనాల పరిరక్షణ, నిలిచిపోయిన సా గునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం 'బసవేశ్వర నుంచి సంగమేశ్వర' వరకు పాదయాత్ర నిర్వ హించనున్నట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీ సుకెళ్లడమే తమ లక్ష్యమని తేల్చి చెప్పారు .బస వేశ్వర, సంగమేశ్వర ఎత్తిపోతల పథకాల ప నులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపివేసిందని పేర్కొన్నారు.



### వరుస పేపర్ లీక్‌లపై రాహుల్ గాంధీ

## తీవ్ర విమర్శలు..

**న్యూఢిల్లీ:** భారత విద్యా వ్యవస్థపై లోక్‌సభ ప్రతి పక్ష నాయకుడు, ఎంపీ రాహుల్ గాంధీ ఇవాళ (సోమవారం) తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పి ంచారు. దేశ విద్యా వ్యవస్థ ప్రస్తుతం నిజాయతీ లేని దోపిడీ యంత్రాంగంగా మారిందని ఆయన ఆరోపించారు. వరుసగా జరుగుతున్న ప్రశ్న ప త్రాల లీకులు, అవినీతిపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, కేంద్ర విద్యాశాఖ మంత్రి మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు సోష ల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఎంపీ రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు.ఈ సందర్భంగా అవినీతి, అన్యాయం, పక్షపాతం, నిజాయితీ లేని వ్యవస్థ అనే పదాలు తనవి కాదని రాహుల్ అన్నారు.

### హైకోర్టు ఆదేశాలపై సుప్రీంలో

# పంతం నెగ్గించుకున్న విజయ్..!


**తమిళనాడు:** తమిళనాడులో తొలిసారి ప్రభుత్వాన్ని నడుపుతున్న విజయ్ పాలనపై తన మార్కు చూపించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే క్రమంలో దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టి ఓ తీర్పు ఇచ్చింది. దీనిపై సుప్రీంకోర్టు ఆశ్రయించిన విజయ్ కు ఇవాళ భారీ ఊరట దక్కింది. ఈ మేరకు సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.బక్రీద్ లేదా మరే ఇతర రోజునైనా రాష్ట్రంలో ఆవు లేదా దూడను వధించకుండా చూడాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గతంలో మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై విజయ్ సర్కార్ సుప్ర ంకోర్టు ను ఆశ్రయించింది. ఈ కేసును విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధరా ్మసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తమి ళనాడు జంతు సంరక్షణ చట్టం 1958'లోని సెక్షన్ 4



ప్రకారం అనుమతించబడిన సందర్భాల్లో తప్ప, రాష్ట్రంలో గోవధపై పూర్తి నిషేధం విధిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ తమిళనాడు సర్కార్ గత వారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గోవధపై పూర్తి నిషేధం విధించేలా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు..తమిళనాడు జంతు సంరక్షణ చట్టం 1958కు విరుద్ధమని విజయ్ సర్కార్ సుప్రీంకోర్టులో వాదించింది. 1958 నాటి చట్టం ప్రకారం పశువు వయస్సు 10 ఏళ్లు దాటినా లేదా సంతానోత్పత్తికి లేదా వ్యవసాయ పనులకు పనికిరాకుండా పోయినా (తగిన ధృవీకరణ పత్రం జారీ చేయబడిన షరతుకు లోబడి), కొన్ని పరిస్థితులలో పశువుల వధకు అనుమతి ఉంటుందని తెలిపింది. ఈ అంశాన్ని విచారిస్తున్నప్పుడు, హైకోర్టు ఉత్తం ్వులో సవరణ అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో ఆ ఉత్తర్వు అమలుపై తక్షణమే స్టే విధించింది.

### ఇరాన్ హిట్‌లిస్టులో ట్రంప్

### మెలోనీ సహా 13 మంది విదేశీ నేతలు..!




**అమెరికా:** పశ్చిమాసియా (యుద్ధం ఆగినట్టే కనిపించినా ఇటీవల మళ్లీ ఘర్షణలు తీవ్ర రూపం దాల్చాయి. ఇరాన్, అమెరికాపరస్పర దా డులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. హ ర్మూజ్ జలసంధి గు ండా ప్రయాణిస్తున్న నౌక లపై ఐఆర్‌జీసీ దా డులు చేయడం తాజా ఉద్రిక్త తలకు మరింత ఆ జ్యం పోసింది. ఈ నేపథ్య ంలో ఇరాన్‌లోని స్థా నిక మీడియా.. 13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించింది. ఈ జాబి తాలో అమెరికా అధ్య క్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రా బెంజమిన్ ఉన్నాయి.

# కూటమి,వైసీపీ అసలు పరీక్ష

**అమరావతి:** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఇప్పటికే 2029 ఎన్నికలే టార్గెట్ గా ప్రధాన పార్టీలు కసరత్తు మొదలు పెట్టాయి. పార్లమెంట్ లో డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తయితే మరింత వేగంగా వ్యూహాలు అమలు చేసేందుకు సిద్ధమవుతున్నాయి. జగన్ లక్ష్యంగా కూటమి నేతలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. అటు జగన్ సైతం ప్రభు త్వం పైన రాజకీయంగా పోరాటానికి సై అంటున్నారు. ఈ సమయంలో సీఎం చంద్రబాబు తాజాగా తీసుకున్న నిర్ణయం.. ఇప్పుడు కూటమి.. వైసీపీ సమర్థతకు పరీక్షగా మారుతున్నాయి.ఏపీలో రాజకీయ సమీ కరణాలు వేగంగా మారుతున్నాయి. 25 నెలల పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం తమ పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉందని చెబుతోంది. 2029 ఎన్నికల్లో నూ పొత్తులు కొనసాగుతాయని.. తిరిగి గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అటు మాజీ సీఎం జగన్ ప్రభుత్వం పైన గురి పెట్టారు. ప్రభుత్వం పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని.. తిరిగి వైసీపీ అధికారంలోకి రావటం ఖాయమని పదే పదే చెబుతున్నారు.ఈ సమయంలోనే మహిళా రిజర్వేషన్లు.. డీలిమిటేషన్ దిశగా కేంద్రం వేస్తున్న అడుగులు ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఈ బిల్లులు ఆమోదం పొంది.. 2029 ఎన్నికల్లో అమలు చేస్తే.. మొత్తం లెక్కలు మారిపోతాయి. కాగా, సీఎం చంద్రబాబు తాజాగా కీలక అంశాన్ని ప్రస్తావించారు. సెప్టెంబర్ – అక్టోబర్ లో ఏపీలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని ప్రకటించారు. ఇందుకు సిద్ధం కావాలని సూచించారు.

ఇటు అధికారంలో ఉన్న కూటిమికి... అటు వైసీపీ సమర్థతకు ఈ





ఎన్నికలు పరీక్షగా మారటం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే మాజీ సీఎం జగన్ పార్టీ నేతలకు ఈ ఎన్నికల పైన కీలక హెచ్చరిక చేసారు. ఎక్కడ ఎన్నిక జరిగినా.. పార్టీ అభ్యర్ధి బరిలో ఉండాల్సిందేనని... ఇంఛార్జ్ ఇందుకు బాధ్యత వహించాలని స్పష్టం చేసారు. పోటీలో ఎక్కడైనా లేకపో వటం.. విత్ డ్రా చేసుకుంటే అందుకు ఇంఛార్జ్ పైన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు.

# రామచంద్రపురంలో ఎస్.ఐ.ఆర్ అవగాహన సదస్సు: ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి





**రామచంద్రపురం, జూలై 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, రామచంద్రపురం డివిజన్ పరిధిలోని వినాయక నగర్, జ్యోతి నగర్ మరియు అశోక్ నగర్ కాలనీలలో ఎస్.ఐ.ఆర్ పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రధాన వేదిక: జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఈ సదస్సులో ఆర్.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి పాల్గొని, ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియలో తీసుకో వాల్సిన జాగ్రత్తలను కాలనీవాసులకు వివరించారు. సమన్వయ ం: ఈ కార్యక్రమాన్ని బి.ఎల్.ఓ లక్ష్మి మరియు ఇన్‌చార్జి నాగలక్ష్మి సమన్వయం చేయగా, ఆర్.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి మార్గనిర్దేశంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ప్రజల భాగస్వామ్యం: స్థానిక కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేసేలా అధికారులు పారదర్శ కతను పాటించాలని ఈ సందర్భంగా లక్ష్మి సూచించారు.సమాజ హితం కోసం, ముఖ్యంగా కాలనీ అభివృద్ధి మరియు అవగాహన సదస్సుల నిర్వహణలో ఆర్.ఆర్.కె ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి అందిస్తున్న సహకారం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# నేటి నక్షత్రాల వన మహోత్సవం విజయవంతం చేయండి చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ



**చేగుంట జూలై 13 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీలో శ్రీ హనుమాన్ విగ్రహం దగ్గర 27 రకాల నక్షత్రాల వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ తెలిపారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ మంగళవారం అమావాస్య రోజున చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు 27 నక్షత్రాలకు సంబంధించిన వివిధ రకాల మొక్కలు నాటుతున్నట్లు వేద పండితులతో ఉదయం 10 గంటలకు ముఖ్య అతిథులుచే ప్రారంభమవుతుందని కావున ప్రతి ఒక్కరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# కట్టిపడేసిన కథక్ ప్రదర్శన

## - కనుల పండుగగా కథక్ ప్రదర్శన



**చేగుంట జూలై 13 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతి సాంప్రదాయాలకు విస్తరింప చేయాలని భావంతో ఈరోజు స్పిక్ మాకే తెలంగాణ వారి సౌజన్యంతో( ఆధ్వర్యంలో) కథక్ వర్క్ షాప్ ప్రదర్శన వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కనుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారిణి రుక్మిణి అ శీషికా అగర్వాల్ చక్కటి భక్తి రస ప్రధానమైన గేయాలకు చక్కటి అభినయంలో విద్యార్థులకు ఆకట్టుకున్నారు . ఆమె ప్రదర్శించిన నృత్య ప్రదర్శన కథక్ సాంప్రదాయానికి చెందినది. సుమారు ఒక గంట పాటు కలప్రదర్శన పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు కూడా కొన్ని ముద్రలు నేర్పించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లీలావతి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఇబ్రహీంపూర్ పాఠశాలలో ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం:





**చేగుంట జూలై 13 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలశీ ఇబ్రహీంపూర్ గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లతంబ్రావు,శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు వార్డు నెంబర్ ఎం నాగరాజు,ఎం ఎల్,హెచ్ పి ప్రసన్న,ఎం పి హెచ్ ఎ శోభ,ఆశ వర్కర్లు రాజవ్వ,స్వప్న,హాజరై విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నిర్మూలన మాత్రలు (ఆల్బెండజోల్) ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.పిల్లల కడుపులో నులిపురుగులు ఉండటం వల్ల వారు రక్తహీనత, పౌష్టికాహార లోపం బారిన పడి శారీరకంగా, మానసికంగా బలహీనపడతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఈ మాత్రలను వేసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు పునాది వేయాలని విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టడం పాఠశాల బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి,మంచి అలవాట్లను అలవర్చుకోవాలని అని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణించగలరని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పర్యవేక్షణలో విద్యార్థులందరికీ మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుంటలో పాఠశాల పక్కనే మురుగు కంపు - విద్యార్థుల ఆరోగ్యం ప్రశ్నార్థకం

## - పిల్లల భవిష్యత్తు మురుగులోనా

**చేగుంట జూలై 13 మెదక్ టుడే న్యూస్**
చేగుంటలోని మండలశీ చేగుంట ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ గోడ ఆనుకుని ఉన్న మురుగు నీరు,కాలువ చెత్తాచెదారంతో నిండిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. స్కూల్ ప్రహరీ గోడకు ఆనుకుని నల్లటి మురుగు నీరు నిలిచిపోవడంతో దోమలు వ్యాప్తి చెంది విద్యార్థులు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా స్కూల్ పక్కన ఉన్న ఖాళీ స్థలం మొత్తం చెత్తకుప్పగా మారింది.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని, వెంటనే సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మురుగు కాలువను శుభ్రం చేయించి,చెత్తను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# అమీన్‌పూర్‌లో విషాదం.. అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి





**అమీన్‌పూర్, జూలై 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సైబరాబాద్: అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఒక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఆనంద్‌నగర్--అమీన్‌పూర్ ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండటాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

**ఘటన వివరాలు:**
మృతుడిని మొహమ్మద్ రియాజ్ (స్థానికుడు)గా పోలీసులు గుర్తించారు. ఈయన ఆనంద్‌నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారని, స్థానికంగా ఉన్న ఒక ఫ్రూట్ షాపులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిసింది.

**పోలీసుల దర్యాప్తు:**
సమాచారం అందుకున్న వెంటనే అమీన్‌పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, క్లూస్ టీమ్స్ సహాయంతో ఆధారాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రియాజ్ మృతి వెనుక ఉన్న కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టారు. ఇది హత్యనా? లేక ప్రమా దవశాత్తూ జరిగిన మరణమా? అన్నది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం పోస్టుమార్టం నివేదిక కోసం పోలీసులు వేచి చూస్తున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాతే మృతికి గల పూర్తి కారణాలు వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నపోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

## - పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## - ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిల పంపిణీ



**పటాన్‌చెరు, జూలై 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బీరంగూడ ఎన్ఎస్ఎల్ కాలనీకి చెందిన పుష్పలత, ప్రగ్య శ్రీ తల్లి కూతుర్లు. ప్రగ్యశ్రీ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుంది. కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. శస్త్ర చికిత్స తదనంతర ఖర్చుల నిమిత్తం మంజూరైన ఆరు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని సోమవారం సాయంత్రం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంతర్జాతీయ సదస్సులో వక్తగా గీతం అధ్యాపకురాలు

**- గోవాలో జరిగిన ఐసీటీ సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్**






**పటాన్‌చెరు, జూలై 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఏఐడిఎంఎల్ అధ్యాపకురాలు ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్, గోవాలోని తాజ్ వివాంటాలో ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు జరిగిన 11వ అంతర్జాతీయ ఐసీటీ సదస్సు, అవార్డుల ప్రదానోత్సవంలో గీతం తరపున ఆహ్వానిత వక్తగా పాల్గొన్నారు. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.వివిధ రంగాలలో స్మార్ట్, అనుసంధానిత, సుస్థిర పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) పరివర్తనాత్మక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, ప్రొఫెసర్ పర్వేకర్ ఒక విశ్లేషణాత్మక ప్రసంగం చేసినట్టు తెలియజేశారు. సాంకేతిక ఆవిష్కరణల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో ఐవోటీకి పెరుగుతున్న ప్రాముఖ్యతను ఈ ప్రసంగంలో నొక్కి చెప్పారన్నారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై చర్చించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, సహకార పరిశోధనలకు అవకాశాలను అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు, ప్రభుత్వ ప్రతినిధులను ఒక చోట చేర్చిందని తెలిపారు. ఆవిష్కరణలను, సుస్థిర అభివృద్ధిని వేగవంతం చేయడంలో అంతర్విషయ పరిశోధన, బలమైన విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాల ప్రాముఖ్యతను ఈ సదస్సు చాటిచెప్పిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ పరిశోధకులు, నిపుణుల అత్యాధునిక పరిశోధన కృషిని కూడా ప్రదర్శించినట్టు తెలియజేశారు. ప్రొఫెసర్ పర్వేకర్ భాగస్వామ్యం, నాణ్యమైన పరిశోధనను ప్రోత్సహించడం, ఆవిష్కరణలు పెంపొందించడం, వర్ధమాన సాంకేతికతలపై ప్రపంచ చర్చలకు దోహదపడటం పట్ల గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.ఈ సదస్సుకు హాజరైన ప్రముఖులలో గోవా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తొలి మహిళా అధ్యక్షురాలు ప్రతిమా గౌరీష్ ధోండ్; మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎంఏఐటీ) చైర్మన్, సలహాదారు, మెంటర్, అధ్యక్షుడు నితిన్ కుంకోలియంకర్; బెల్ గ్రేడ్ లోని సింగిడునమ్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్, ఏఐ ప్రాజెక్టు అధిపతి ప్రొఫెసర్ మిలన్ టూబా తదితరులు ఉన్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాల్లో బీసీ లకు అన్యాయం.

**చేగుంట జూలై 13 మెదక్ టుడే న్యూస్**
దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుల నియామకంలో బీసీ లకు అన్యాయం,అంతగా ప్రాధాన్యత లేకుండా పోయింది. నియోజకవర్గం లో మొత్తం 9 అధ్యక్షులకు గాను ,అందులో 8 మండలాలు, ఒక మున్సిపల్ ,ఇందులో సిద్దిపేట జిల్లాలోని ఇప్పటికే 4మండలాలు రెడ్డి సామజిక వర్గం వారికీ కేటాయించారు. మిగతా వాటిలో ఒకటి భూంపల్లి ఎస్సీ లకు కేటాయించగా,రాయపోల్, తోగుట మండలాల్లో(2)బీసీ లను అధ్యక్షులు గా ప్రకటించారు. మెదక్ జిల్లాలోని రెండు మండలాలు చేగుంట, నార్సింగి మండలాలకు అధ్యక్షులను ప్రకటించక పెండింగ్ లో ఉంచారు.వీటిలో సమాజిక సమతుల్యం లేకుండా బీసీ ల కోటా తగ్గించే విధంగా ఒకటి ఓసీ లకు, మరొకటి ఓసిలకు కేటాయించెందుకు వాళ్ళ సామాజిక వర్గానికె వచ్చేలా ఆ వర్గం పెద్దలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.కానీ ఇప్పటికే నాలుగు మండలాలు రెడ్డి సామజిక వర్గం చేతిలోకి వెళ్లిన నేపథ్యంలో నార్సింగి మండలం కూడా అదే వర్గం చేతిలోకి వెళ్లేల తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తోంది.పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం పార్టీని పట్టుకొని ఉన్న,అలాగే క్షేత్ర స్థాయిలో చురుకుగా ఉన్న తమకు అన్యాయం జరుగుతుందనే ఆందోళన చేగుంట, నార్సింగి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల్లో వ్యక్తమౌతుంది. అలాగే కమిటీ లు అన్నపుడే ఓసీ నాయకులు ముందుకు వస్తున్నారు, మిగతా సమయంలో క్షేత్ర స్థాయిలో కనపడరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,బీసీలకు ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కలేదనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది. సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా ప్రకటిస్తున్న కాంగ్రెస్ పార్టీ, సంస్థాగత నియామకాల విషయంలో అదే స్ఫూర్తిని ప్రతిబింబించలేకపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పార్టీ బలోపేతంలో గ్రామీణ స్థాయిలో కీలక పాత్ర పోషించే మండల అధ్యక్షుల పదవులు రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత కలిగినవిగా భావిస్తారు. అయితే తాజా నియామకాల్లో పలుచోట్ల అగ్రవర్ణాలకు చెందిన నాయకులకే అధిక అవకాశాలు లభించగా, బీసీ వర్గాలకు చెందిన సీనియర్ నాయకులు, పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యకర్తలు పక్కనపడేస్తున్నారని అసంతృప్తి వ్యక్తమవుతోంది.బీసీలు గణనీయమైన శాతంగా ఉన్నప్పటికీ, సంస్థాగత పదవుల్లో వారి ప్రాతినిధ్యం అదే స్థాయిలో కనిపించడం లేదని పలువురు నాయకులు పేర్కొంటున్నారు. అలాగే ఏదైనా బి ఆర్ ఎస్ .బీజేపీ నాయకులను ఎదుర్కొనే సమయం లో మాత్రం బీసీ నాయకులు అవసరం కానీ పదవుల విషయానికి వచ్చేసరికి సరిగ్గ కమిటి ల సమయానికి మాత్రం వాల్ల వర్గం నాయకుల ను తెర మీద కి తెస్తున్నారు, ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా బీసీ ల కు ప్రాధాన్యత 42% రిజర్వేషన్ ఇస్తమని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు పదవుల పంపిణీ సమయంలో మాత్రం ఆ హామీలను అమలు చేయడం లేదనే అభిప్రాయం నియోజకవర్గంలోని బీసీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. బీసీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం సామాజిక న్యాయానికి మాత్రమే కాకుండా పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహానికి కూడా కీలకం. అసంతృప్తి కొనసాగితే క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉందని వారు సూచిస్తున్నారు. మొత్తంగా మండల అధ్యక్షుల నియామకల అంశం కాంగ్రెస్ పార్టీలో సామాజిక సమతుల్యత, బీసీ లకు ప్రాతినిధ్యం, సంస్థాగత న్యాయం వంటి అంశాలపై మరోసారి చర్చకు పార్టీ పెద్దలు తెర తీశారు.మండల అధ్యక్షుల నియామకం నియోజకవర్గం లో మాత్రం అసంతృప్తి కి కారణమౌతుంది.ఇదిలా ఉండగా చేగుంట మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చైర్మన్ పదవిని ఓసీ తో చేగుంట మండలం వారి తో భర్తీ చేసి ఖాళీగా వున్న వైస్ చైర్మన్ పదవి బీసీని నార్సింగి మండలం వారి తో భర్తీ చేయకుండా పెండింగ్లో ఉంచారు.బీసీలకు కేటాయించాలని నేపథ్యంలో కూడా నిలుపుదలకు కారణంగా తెలుస్తుంది, అలాగే నార్సింగి మండలం నుండి డీసీసీ లో కూడా ఓసీ రెడ్డి లకే కేటాయించారు,అలాగే ఈ మండల అధ్యక్ష పదవికి మాజీ ఎంఎల్ఏ హనుమంత రావు అనుచరుడు ముఖ్యమైన క్రియాశీలక బీసీ నాయకుడు గడిచిన స్థానిక ఎన్నికల్లో గ్రామ స్థాయిలో కీలకమైన పదవి కి ఎన్నిక కాబడ్డ ఓసీ నాయకుడు మరొక పదవి కోసం పోటీ పడుతున్నారు,దీన్ని స్థానిక నాయకులు పదవులు వున్నా వారే జోడు పదవులు ఆశించడం ఏంటని ఆశ్చర్యపోతున్నారు, ఇలా జోడు పదవులు ఆశ పడే వ్యక్తి కాదని అందరూ బీసీ నాయకులు కష్టపడి ఇతనికి పోటీగా వున్నా ఒక పెద్ద వ్యాపారిని బరిలో నుండి తప్పించి ఆ పదవి వచ్చేలా కృషి చేసారు, ఈ పదవి వస్తే వేరే పదవి ఆశ పడను అని తెలియ చేసిన వ్యక్తి ఇప్పుడు ఎవరైతే వెంటుండి సహకరించిన ఆ బీసీ నాయకుడి తో పోటీపడు తున్నాడు,ఇతనే స్వయంగా బీసీ నాయకున్ని బలపరుస్తడనుకున్నాం కానీ ఇలా మోసం చేస్తాడని, అత్యశ కి పోతాడని కలలో కూడా అనుకోలేదని బీసీ నాయకులు బాధపడుతున్నారు,అలాగే ఈ మండలం లో సమాన ప్రాతినిధ్యం గల మెదక్( 4), దుబ్బాక (5)గ్రామాలున్నాయి,మెదక్ఏ నియోజక వర్గం ల అందరికి సామాజిక న్యాయం జరిగేలా ఎన్నిక ఉండాలని, మైనాంపల్లి పిలుపు మేరకు నమ్ముకొని వచ్చిన బీసీ నాయకులకు,నార్సింగి మండలం లో బీసీలకు కాంగ్రెస్ పార్టీలో అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం, పార్టీ పదవులు కేటాయింపులు బట్టి చూస్తే స్పష్టం అవుతుంది.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)**
ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.అందులో భాగంగా ఈరోజు భూభారతి 32, పెన్షన్లు 10, ఇందిరమ్మ ఇండ్లు 12, ఇతర సమస్యలపై 22, మొత్తం దరఖాస్తులు 76 దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే ప్రజావాణిలో ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించి అర్జీదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు.



**మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)** సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు . జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి నరసింహారెడ్డి ఆద్వర్యంలో సిద్దార్ధ జూనియర్ కళాశాల, మెదక్ పట్టణం లో మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా అవగాము సదస్సు ఏర్పాటు చేసి విద్యార్ధులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపర్ ఇండియన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుంది, విద్యార్థులు మాదకద్రవ్యాలకు.దూరంగా ఉండి తమ భవిష్యతను క్రమశిక్షణగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎక్సైజ్ అధికారులు సీఐ నాగేశ్వరరావు, డిటిఎఫ్, సిఐజె, గోపాల్, మెదక్ ఎస్ బి,మాన్సింగ్ సింగ్,సిబ్బంది. సందీప్, మదుసూదన్ రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

# సోమవారం -- ఆరుద్ర నక్షత్రం వేళ.. భక్తజన సంద్రమైన బీరంగూడ గుట్ట

**- రెండో శ్రీశైలంగా వెలుగొందుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో విశేష పూజలు**

**- నిత్య అన్నదానానికి రూ.1 లక్ష విరాళం అందజేత**









**అమీన్ పూర్, జూలై 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం కలిసిరావడంతో బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఈ పవిత్ర దినాన స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది.

**మహా రుద్రాభిషేకాలు.. విశేష పూజలు**
ఎన్నో ఏళ్లకు ఒకసారి సోమవారం రోజున ఆరుద్ర నక్షత్రం సంభవించడంతో, ఈ అరుదైన అవకాశాన్ని వదులుకోకూడదని భావించిన భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి పోటెత్తారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్ ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

**భక్తుల భక్తిపారవశ్యం.. దాతల సహకారం**
ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.. "రెండో శ్రీశైలంగా ప్రసిద్ధి గాంచిన మన ఆలయంలో భక్తుల రద్దీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉంది. సోమవారం ఆరుద్ర నక్షత్రం రోజున స్వామిని దర్శించుకుని అభిషేకం చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలమని భక్తుల ప్రగాఢ విశ్వాసం" అని పేర్కొన్నారు. ఆలయంలో నిత్యం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని, ఈ క్రమంలో వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు రూ. 1 లక్ష విరాళాన్ని అందజేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సతీమణి పట్నం సునీత మహేందర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు జర్నలిస్టులకు ఘన సన్మానం

**- -సీనియర్ జర్నలిస్టులు రామారావు, అశ్వక్,రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో అభినందన సభ**





**పటాన్ చెరు, జులై 13:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీలో ఎన్నికైన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు పటాన్ చెరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టులు రామారావు, ఆశ్వక్, రమేష్, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి,మాజీ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు అబ్దుల్ బాసిత్, జిల్లా జనరల్ సెక్రెటరీ రుమాండ్ల అనిల్ కుమార్,, జిల్లా ఉపాధ్యక్షుడు పర్చ శ్రీనాథ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కే శ్రీనివాస్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా జనరల్ సెక్రెటరీ బసవేశ్వర్, జిల్లా సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, ఈసీ సభ్యులు సయ్యద్ మజీద్ అలీ, మైకోటి శ్రీనివాస్ లను నూతన కమిటీ సభ్యులను అభినందించారు. సంఘం బలోపేతానికి అంకితభావంతో పనిచేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ.. ప్రతి సమస్యలను పరిష్కరించే దిశగా సంఘం పనిచేస్తుందన్నారు. అక్కడేషన్ ఇళ్ల స్థలాల హెల్త్ కార్డుల సంబంధించినటువంటి అన్నిటి పైన ప్రభుత్వానికి తెలియపరిచే విధంగా రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీకి మనందరి సమస్యలను తెలియ పరుస్తానన్నారు.త్వరలో జర్నలిస్ట్ ల కు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ ఉంటుందన్నారు. జర్నలిస్ట్ లు సంఘ టీతంగా ఉండాలన్నారు. బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వంతో పాటు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం, వృత్తి హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సభ్యుల సహకారంతో సంగారెడ్డి జిల్లా కమిటీని రాష్ట్రంలోనే ఆదర్శ కమిటీగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని పేర్కొన్నారు.సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టుల రామారావు, రమేష్, అశ్వక్, రాజశేఖర్ లు సంఘ సభ్యులందరికీ సన్మానితులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు, సభ్యులు, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# గత కౌన్సిల్ తీర్మానాల పనులను వెంటనే చేపట్టాలి: సిఎంసి కమిషనర్‌కు మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి విజ్ఞప్తి







అమీన్‌పూర్, జూలై 13: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
అమీన్‌పూర్, సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్లలో గత మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించిన అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా, వెంటనే చేపట్టాలని అమీన్‌పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అమీన్‌పూర్ పరిధిలో పర్యటించిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ సృజనను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, పెండింగ్‌లో ఉన్న పనుల ఫైళ్లను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గతంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీగా ఉన్న సమయంలో స్థానిక కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర అత్యవసర మౌలిక వసతుల కల్పన కోసం కౌన్సిల్ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానాలు ఆమోదించామని గుర్తు చేశారు. అయితే, ఈ ప్రాంతాలు కార్పొరేషన్‌లో విలీనమైనప్పటి నుండి ఆయా పనులను కొనసాగించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలీనం తర్వాత మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేసి, పనులను వేగవంతం చేయాలని కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అమీన్పూర్ ఎంపీపీ దేవానంద్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, చంద్రశేఖర్, యూనుస్ , శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పాండు యాదవ్, రాఘవేంద్ర కాలనీ సొసైటీ అధ్యక్షుడు ఎం మల్లేష్, స్థానిక కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నులిపురుగుల నిర్మూలన తోనే బాలల ఆరోగ్యం కలెక్టర్

**- పిల్లల్లో నులిపురుగుల వ్యాప్తిని నిరోధించడానికి తల్లిదండ్రులు సహకరించాలి**
**- మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు జిల్లా కలెక్టర్. జిల్లా వైద్య అధికారి..**





మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోనులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్,నులిపురుగుల నివారణతోనే బాలల ఆరోగ్యం సొంతమవుతుందని కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టినజాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేష్ వర్ ప్రజా ప్రతినిధులు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి బాలికలకు ఆల్బెండజోల్ మాత్రల స్వయంగా కలెక్టర్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేతుల శుభ్రత వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చని, భోజనానికి ముందు , వాష్ రూంకు వెళ్ళిన తర్వాత తప్పక చేతులు సబ్బుతో కడుక్కోవాలని, మంచి అలవాట్లవల్ల ఆరోగ్యంగా వుంటామని, పిల్లలు మట్టిలో ఆడుకోవడం వల్ల నులిపురుగుల గుడ్లు చేతుల ద్వారా కడుపులోకి చేరి అక్కడ నులిపురుగులు ఏర్పడి తినే ఆహారం నేరుగా నులిపురుగులను చేరడం వల్ల పిల్లల్లో బలహీనత, రక్తహీనత, పోషకాహారలోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు అవుతాయి కాబట్టిబొక్క అల్బెండజోల్ టాబ్లెట్ వల్ల పిల్లల్లో శారీరక శక్తి , మానసిక అభివృద్ధి పెరుగుతుంది, ఆట,పాట, చదువుల్లో చురుగ్గా వుంటారు కాబట్టి తప్పక అల్బెండ జోల్ టాబ్లెట్ అందరూ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రాధిక భూపతిరాజు మాట్లాడుతూ ఆరోగ్యంగా వున్న పిల్లల్ని చూస్తే చాలా సంతోషం కలుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల లోపు వున్న పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లను ఉచితంగా విద్యార్థినులకు వేస్తున్నారని , ఈ టాబ్లెట్స్ ఎదుగుతున్న పిల్లలకు తప్పనిసరి అవసరం అని, పిల్లల్లో నులిపురుగుల వల్ల ఏర్పడే రుగ్మతలను ఈ టాబ్లెట్ నివారిస్తుందని, పిల్లలు తప్పనిసరిగా పాదరక్షలు వాడాలని, గోర్లు చిన్నవిగా ఉంచుకోవాలని, పండ్లు శుభ్రమైన నీటితో కడిగి తినాలని, ఆరోగ్యంతో పాటు , వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఈ టాబ్లెట్ అందరూ వేసుకోవాలని, రక్త హీనత , కడుపునొప్పి లేకుండా వుంటుందని, ఆకలి మంచిగా అవుతుందని, పిల్లల ఆరోగ్యమే సమాజానికి వారం అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ మాట్లాడుతూ అల్బెండజోల్ టాబ్లెట్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, అందుబాటులో నిపుణులైన పిల్లల వైద్యులు సేవలు అందిస్తున్నారని, ఆరోజు మాత్రలు వేసుకోని పిల్లలకు తేది : 20.07.2026 నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ రోజు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ టాబ్లెట్లు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ, మాస్ మీడియా అధికారి అన్వర్, మెడికల్ ఆఫీసర్ డా.సాయి గౌతం, సి.హెచ్.ఓ. ప్రదీప్ ,పి.హెచ్. లిల్లీ గ్రేస్, రిటైర్డ్ హెచ్.ఈ.వో. రమేష్, సిస్టర్ మేరీ , సునీత ,ల్యాబ్ టెక్నీషియన్ వంశిధర్ రెడ్డి, రమేష్, పాఠశాల హెడ్ మాస్టర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆభరణాల కోసం మహిళ హత్య.. నిందితుడికి జీవిత ఖైదు, రూ.25 వేల జరిమానా

**- ఒంటరి మహిళలనే లక్ష్యంగా చేసుకున్న హంతకుడికి యావజ్జీవ కారాగార శిక్ష**




మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
నిందితుడికి శిక్ష పడడంలో కృషి చేసిన దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్,ఒంటరిగా సంచరించే మహిళలను లక్ష్యంగా చేసుకుని ఆభరణాల కోసం దారుణ హత్యకు పాల్పడిన నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సాపూర్ పట్టణానికి వచ్చిన బుజలి అనే మహిళతో కేతావత్ గోపాల్ అనే వ్యక్తి పరిచయం పెంచుకుని నమ్మకం కల్పించాడు. అనంతరం ఆమెను ఆటోలో శ్రీనివాస వైన్స్‌కు తీసుకెళ్లి మద్యం కొనుగోలు చేశాడు. అక్కడి నుంచి నర్సాపూర్ శివారులో ఆటో దిగి సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం సేవించాడు. మహిళ మెడలో ఉన్న బంగారు. ఆభరణాలపై కన్నేసిన నిందితుడు వాటిని దోచుకోవాలనే ఉద్దేశంతో ఆమెను హత్య చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. మహిళ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు 25-03-2025న నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ లింగం మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించిన పోలీసులు మహిళతో కలిసి వెళ్లిన ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా, అతడు వారిని దించిన ప్రాంతాన్ని చూపించాడు. అక్కడ అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టిన పోలీసులు కుళ్లిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తును వేగవంతం చేశారు. అప్పటి నర్సాపూర్ సీఐ జాన్‌రెడ్డి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేసి పక్కా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను సమగ్రంగా పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ, నిందితుడు కేతావత్ గోపాల్‌పై నేరం రుజువైందని నిర్ధారించి, అతనికి జీవిత ఖైదుతో పాటు రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో లైజనింగ్ అధికారి ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ హరిబాబు గౌడ్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించి సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి దర్యాప్తు అధికారి సీఐ జాన్‌రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్, లైజనింగ్ బృందం, దర్యాప్తులో పాల్గొన్న పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

# పిల్లల మధ్య సరైన ఎడం

**- ఆరోగ్యకరమైన కుటుంబానికి ఆధారం" అనే నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.**



మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి) ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత కుటుంబ నియంత్రణ సేవలను అర్హులైన దంపతులు వినియోగించుకోవాలి. ప్రపంచ జనాభా దినోత్సవం, 11 జూలై నుండి– 18 జూలై, 2026, నిర్వహణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల , మెదక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ,పాల్గొన్నారు. జిల్లాలో పర్మనెంట్, టెంపరరీ ఫ్యామిలీ ప్లానింగ్ స్పేసింగ్ మెథడ్స్ (గర్భ నిరోధక పద్ధతులు , ట్యుబెక్టమి, వాసెక్టమి, గర్భ నిరోధక మాత్రలు) వాడుతున్న కుటుంబాలకు జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి అభినందించారు. పిల్లల మధ్య సరైన అంతరం ఉంటే, కుటుంబాలు ఆరోగ్యంగా వుండి వైపుణ్యంతో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.గణేశ్వర్ ,జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.జయశ్రీ , మాస్ మీడియా అధికారి అన్వర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి భవనం పరిశీలన జిల్లా వైద్యాధికారి.



పాపన్నపేట,జూలై,13,(మెదక్ టుడే న్యూస్)
పాపన్నపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి గణేశ్వర్ సోమవారంసాయంత్రం పరిశీలించారు. సిబ్బందితో కలిసి ఆసుపత్రి లోని గదులను పరిశీలించారు. ఈ ఆరోగ్య కేంద్రం భవనానికి మరమ్మతులు చేస్తామని తెలిపారు . ఈసందర్భంగా ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ అన్వర్,సిబ్బంది చందర్ ఉన్నారు.

# ముత్తాయికోట శివాలయాన్ని దర్శించుకున్న ఎస్పీ



మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ సోమవారం ముత్తాయికోట శివాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఎస్పీకి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చారిత్రక విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యం గురించి ఆలయ అర్చకులు, నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఎస్పీ ప్రార్థించారు భక్తులు ఆయనను మర్యాదపూర్వకంగా అభివాదం చేశారు. ఈ సందర్భంగా హవెలిఘనపూర్ ఎసై సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లాకు కీర్తి తెచ్చిన అమర్నాథ్

**- ఫెన్సింగ్‌లో మెరిసిన మెదక్ పోలీస్ కానిస్టేబుల్ అమర్నాథ్‌కు ఎస్పీ అభినందనలు**




మెదక్,జూలై,13,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి)
రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో కాంస్య పతకం సాధించిన అమర్నాథ్‌కు ఎస్పీ ఘన సన్మానం,హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీస్ క్రీడల్లో మెదక్ జిల్లా పోలీసు శాఖకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ రసాల అమర్నాథ్ ఫెన్సింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మూడో స్థానం సాధించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా పోలీసు శాఖకు గుర్తింపు తీసుకురావడంతో జిల్లా పోలీసు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అమర్నాథ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. క్రీడా రంగంలో క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన విజయానికి మూలమని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఆల్ ఇండియా పోలీస్ మీట్‌లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెదక్ జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని పతకాలు సాధించి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. అమర్నాథ్ సాధించిన విజయం జిల్లా పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్ రెడ్డి, జార్జ్, ఆర్ఐ రామకృష్ణతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..